## మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూన్ 10 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వంగవీడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, మైలవరపు చక్రి మొదలగు వారు పాల్గొన్నారు

## కాంప్లెక్స్ స్థాయిలో ప్రధానోపాధ్యాయులకు- మధ్యాహ్న భోజన పథకం వంట సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



శాయంపేట 10 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండలంలోని పెద్దకోడిపాక స్కూల్ కాంప్లెక్స్ మరియు పత్తిపాక స్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు మధ్యాహ్న భోజన పథకం వంట సిబ్బందికి ప్రధానమంత్రి పోషణ్ ద్వారా అందించే మధ్యాహ్న భోజన పథకం – పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన భోజనం తయారీ గూర్చి ఒకరోజు శిక్షణను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం శాయంపేటలో నిర్వహించడం జరిగింది. నూతన విద్యా సంవత్సరం ఆరంభం అవుతున్న తరుణంలో మన ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించినప్పుడే వారు పరిపుష్టి కలిగిన భావి భారత పౌరులుగా తయారవుటకు శ్రద్ధతో తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిరంతరం అప్రమత్తతో శుచి మరియు రుచికరమైన భోజనం మెనూ ప్రకారం తయారు చేయడం గూర్చి శిక్షణలో తెలియజేశారు. వంట తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శన చేశారు .వంట పాత్రలను, వంట పదార్థాలను ఏ విధంగా శుభ్రం చేసుకోవాలో చూపించారు. వంట తయారు చేసి వడ్డించి రుచి చూపించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ గడ్డం బిక్షపతి గారు తప్పనిసరిగా పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని వంటవారికి, పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలను అందజేశారు .ఇట్టి శిక్షణ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి గారు ,పెద్ద కోడెపాక స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సారయ్య గారు , పత్తిపాక స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి గారు ,మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, మాధవి ,రమేష్ గారలు మరియు ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం వంట సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో వివిధ సేవల ద్వారా 82887 రూపాయల ఆదాయం



మెట్ పల్లి జూన్ 10 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల గ్రామంలో గల ఎల్లమ్మ దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉంది తేదీ 10 6 2025 మంగళవారం వివిధ సేవా టికెట్ ద్వారా 68117 రూపాయల ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు అనంతరం అమ్మవారి హుండీ విప్పి లెక్కించగా 14770 రూపాయలు ఆదాయం వచ్చిందని మొత్తం 82 వేల 887 రూపాయల నగదు మిశ్రమ వెండి 10 గ్రాములు 9 అమెరికన్ డాలర్స్ వచ్చినట్లు కార్యనిర్వాహకరి కేక్ కాంతారెడ్డి తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపు దేవదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమౌళి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్ మేత గంగవ్వ నర్సయ్య లు పాల్గొన్నారు భక్తులకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెట్పల్లి పోలీస్ శాఖ వారు సమస్య రాకుండా పర్యవేక్షణ చేపట్టారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ నిర్వహణ చేపట్టినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే కాంతరెడ్డి రెడ్డి తెలిపారు

## ఆపరేషన్ సింధూర్ కథలాపూర్ మండల యువకులు అభినవ్ రావు

### అభినవ్ రావు ను పూలమాల వేసి శాలువాతో సత్కరించిన బిజెపి నేతలు.



కోరుట్ల జూన్ 10 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట గ్రామానికి బెజ్జంకి అభినవ్ రావు అగ్నివీర్ సైనికుడు ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని మొదటిసారి కథలాపూర్ మండలానికి విచ్చేసిన సందర్భంగా అభినవ్ రావు ను కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశం కోసం సైన్యంలో చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు విద్యార్థులు యువకులు అభినవ్ రావు ను ఆదర్శంగా తీసుకొని సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని కోరారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసా న్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు గాంధారి శ్రీనివాస్ కాసోజి ప్రతాప్ మహేష్ చిన్నారెడ్డి నరేష్ రవీందర్ రెడ్డి శ్రీకర్ కమలాకర్ రాజేశ్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 10(వు దయం ప్రతినిధి) ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, దుద్దిల్ల శ్రీను బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కటకం అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో బాణాసంచ పేల్చి, స్వీట్లు పంచి,సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాజీ ఎంపిటిసి డిసిసి ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, నాయకులు ఆకుతోట సుధాకర్ కోట సమ్మయ్య, రాఘవేంద్ర అయితే తిరుపతిరెడ్డి, నయుం,సదయ్య మహమ్మద్ సోహెల్ రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ సత్య శారద.





ఖానాపురం జూన్ 10 (వుదయం ప్రతినిధి) రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని రైతుల సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో తుంగబంధం రెవిన్యూ గ్రామం పరిధిలోని రైతుల భూ సమస్య దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. కలెక్టర్ ఆకస్మికంగా దరఖాస్తులను పరిశీలించి రైతుల భూములకు సంబంధించిన పలు సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మండల రెవెన్యూ అధికారులు రైతులు నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన



జయశంకర్ భూపాలపల్లి జూన్ 10(వుదయం ప్రతినిధి) కాటారం మండలం గారెపల్లి లో జరిగే భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడి భూ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు. భూ నమోదులు, రికార్డులు సర్దుబాటు, వాస్తవికంగా భూములపై ఉన్న హక్కుల విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, సంబంధిత రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



జన్నారం, జూన్ 10(వుదయం విలేకరి) విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న అన్నారు. మంగళవారం రోజున ఆయన కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారం శుచి శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం కాంప్లెక్స్ పరిధిలోని ప్రతి పాఠశాలకు గోడ గడియారాన్ని అందించారు. ఉపాధ్యాయులందరూ తప్పకుండా సమయపాయలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పూల బొకేలు అందజేసిన ఎస్పి



జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి జిల్లా పర్యటనలో భాగంగా ధర్మపురి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

## పహల్గాం ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో కథలాపూర్ మండల యువకుడు.

**–ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో పాల్గొన్న యువకుడు అభినవ్ రావు కు సన్మానం.**
**–కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నేతలు.**



కోరుట్ల జూన్ 10 (వుదయం ప్రతినిధి) ఇటీవల భారత్ పాకిస్తాన్ మధ్య పహల్గం ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో పాల్గొన్న కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన బెజ్జంకి కరుణాకర్ రావు తనయుడు బెజ్జంకి అభినవ్ రావు అగ్నిపత్ ఆర్మీ సోల్జర్ నీ కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు పిడుగు ఆనంద్ రెడ్డి గాంధారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ కాసోజు ప్రతాప్ రెడ్డి మహేష్ కోరుట్ల రాజేష్ కమలాకర్ శ్రీకర్ గౌడ్ శ్రీకాంత్ సంతారం పాల్గొని శాలువా తో సత్కరించారు కథలాపూర్ మండలం నుండి ఆర్మీ కి వెళ్లి యుద్ధ పోరులో పాలుగొనడం చాలా సంతోషకరమని అభినవ్ రావు లాంటి అగ్నివీర్ సైనికులు ఇంకా చాలా మంది వెళ్లాలని మనం కోరుకుందాం

## మైనర్ బాలికపై అత్యాచారం కేంద్రంలో జీవితఖైదీ.

**17వేల రూపాయల జరిమానా.**
**బాధిత మైనర్ బాలికకు మూడు లక్షల రూపాయల పరిహారం.**

జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) రాయికల్ పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన మైనర్ బాలికను నిందితుడు జైత భీమయ్య వయస్సు (66) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద తేదీ 25 7 2019న రాయికల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన డిఎస్పి వెంకటరామణ ఇన్స్పెక్టర్ రాజేష్ లు కోర్టుకి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి జిల్లా అండ్ సెషన్ జడ్జ్ స్పెషల్ సెషన్ జడ్జ్ ఫర్ ఫోక్సో కేసు లో మంగళవారం నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 17 వేల జరిమానా విధించారు బాధిత మైనర్ బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం ప్రకటిస్తూ తీర్పునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పీపీ రామకృష్ణ రావు డిఎస్పి వెంకటరమణ రూరల్ ఇన్స్పెక్టర్ రాజేష్ ఎస్ఐ ఆరోగ్యం సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సీఎంఎస్ కానిస్టేబుల్స్ రాజు కిరణ్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

## ఒక మార్పు... అభివృద్ధికి మలుపు...



మెట్ పల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి)100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించి 22వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను జెసిబి పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా చేపట్టడం జరిగిందని తెలిపారు 22వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి వచ్చిన ప్రజలకు అవగాహన చేసి తడి పొడి హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని కోరారు వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు మెట్పల్లి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు

## 65 లక్షల విలువగల నకిలీపత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న సూర్యాపేట జిల్లా పోలీసులు

**–ఆరుగురు నిందితుల అరెస్ట్**



సూర్యాపేట జూన్ 10(వుదయం) ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు మోతే పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందితులు. సిసిఎస్ పోలీసులు మోతే ఆత్మకూర్ పోలీసులు సంయుక్తంగా రైడ్ చేసి 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. రైతులకు మాయమాటలు చెప్పి ఈ మందులు కొడితే అధిక దిగుబడి వస్తుందని గడ్డి మందు తట్టుకొనే విత్తనాలని మాయమాటలు చెప్పి విక్రయించాలని చూస్తున్నారని తెలిపారు. రైతులు ఇలాంటి కేటుగాల్లను నమ్మి మోసపోవద్దని నమ్మకమైన డీలర్ వద్ద ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు చేరకుండా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని నకిలీ విత్తనాలు అమ్ముతున్న ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. మోతే పోలీస్ స్టేషన్ ఇద్దరి నిందితలు, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నలుగురి నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 65 లక్షల విలువ గల 22 క్వింటాల నకిలీ పతి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సిసిఎస్ పోలీసులు ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన తండా నగేష్ అనే వ్యక్తి 120 ప్యాకెట్లు నకిలీ విత్తనాలను గోనె సంచిలో బండిపై పెట్టుకొని వెళ్తుండగా అదుపులోకి తీసుకొని విచారించగా తాను ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన పంది రాములు వద్ద విత్తనాలను తీసుకొస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడు వద్దనుండి 120 ప్యాకెట్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకొని విచారించగా భానోతు జయరాం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో విత్తనాలు దుకాణం ఉన్నదని జయరాం షాపులో నిలువచేసిన 37 బస్తాలను తెలివి విత్తనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రైతులు నకిలీ విత్తనాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని విడి విత్తనాలతో అధిక ప్రమాదం ఉందని ఎవరైనా మధ్యవర్తులు గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమ్ముతామంటే వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయవద్దని నమ్మకమైన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. రైతులను మోసం చేయాలని చూసిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పనిచేసిన సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్ఐ హరికృష్ణ, హెడ్ కానిస్టేబుళు విద్యాసాగర్ రావు ,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సంతోష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హోంగార్డు మంజుల సూర్యాపేట రూరల్ మునగాల సిఐ రాజశేఖర్, రామకృష్ణారెడ్డి ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, మోతే ఎస్సై యాదవేందర్ రెడ్డి, సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే సమాచారం ఇవ్వండి.

**-రైతును మోసం చేస్తే క్షమించేది లేదు**
**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**




పరకాల జూన్ 10 (వుదయం ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై పరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రించేందుకుగాను ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



లక్షెట్టిపేట, జూన్ 10 (వుదయం ప్రతినిధి): విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యే శ్రద్ధ వహించాలని డీఈవో యాదయ్య అన్నారు. మంగళవారం మండల స్థాయి స్కావెంజర్ల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించవలసిన బాధ్యత స్కావెంజర్లపై ఉంటుందని, వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధులను నివారించే విధానాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. తరగతి గదులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మూత్రశాల లు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ కొన్జర్ల శ్రీనివాస్,ఎంఈఓ శైలజ, సెక్టోరల్ ఆఫీసర్ చౌదరి స్కావెంజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 10(వదయం ప్రతినిధి) జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ 14వతేది న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు, తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదరహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజు,



ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి,జి. అఖిల, జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డి.ఎస్.పి సంపత్ రావు, సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సారాధ్యంలోనే దేశ అభివృద్ధి దేశ ప్రధాని నరేంద్ర మోదీ



చెన్నరావుపెట జూన్ 10. ( వుదయం ప్రతినిధి ) సారాధ్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్. స్వరూప అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి అధ్యక్షతన కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన గుగులోత్. స్వరూప మాట్లాడుతు నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పాలనలో అవినీతి లేకుండా,శాంతి భద్రతకు భంగం కలగకుండా సుపరిపాలన అందిస్తున్నారని, ఉగ్రవాదాన్ని అణచి వేస్తూ, దేశ అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రం లో ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని. ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రం లో బీజేపీ పార్టీ అధికారం లోకి వచ్చి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ. రవి, మండల ఉపాధ్యక్షులు కొట్టె శ్రీను, బుర్కా సారంగపాణి,మండల కోశాధికారి తుపాకుల పరుశురాం, సీనియర్ నాయకులు గుగులోత్ స్వామి నాయక్, బానోత్ హరిలాల్ నాయక్, దండు ప్రవీణ్, గంగాపురం బిక్షపతి,సిరబోయిన యాకయ్య,పెనుక రామయ్య, ఇద్ధం నర్సయ్య,బాధవత్ లక్ష్మణ్,రామయ్య,బోడ. సుమన్ నాయక్,బాధవత్ అనిల్, మామడి యాకయ్య,కుమార్ మురళి, తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ కు సన్మానం.



మెట్ పల్లి జూన్ 10 (వుదయం విలేఖరి) ఇటీవల మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఎన్నికైన మాసుల ప్రవీణ్ ను గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు సంగు గంగాధర్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

# నక్సలైట్లు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలి

**-మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యం**
**-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘన మౌని బంగారు బాబు**



నాగర్ కర్నూల్ జూన్ 10 (వుదయం ప్రతినిధి) మావోయిస్టులు ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలో కలవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగనమౌని బంగారు బాబు పిలుపునిచ్చారు.ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తా దగ్గర నక్సలైట్ల తీరును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘన మౌని బంగారు బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా దేనిని సాధించలేరని ఇప్పటివరకు మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని అన్నారు. ఈరోజు మన భారతదేశానికి స్వాతంత్ర్యం అహింస మార్గంలో వచ్చిందని, మొన్నటికి మొన్న తెలంగాణ ఉద్యమం కూడా అహింస మార్గంలోనే ప్రజాస్వామ్యబద్ధంగా సాధించుకున్న విషయం అందరికీ తెలిసిన విషయమే, మన రాష్ట్రంలోని కొంతమంది మేధావులు రూపంలో చలామణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు యూనివర్సిటీలో చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారికి లేనిపోని మాటలు చెబుతూ అడవులలోకి వెళ్లేటట్టు ప్రోత్సహిస్తున్నారు. మావోయిజం మంచిదని చెప్పే ఈ మేధావులు మరి వారి పిల్లల్ని అడుగులలోకి పంపించకుండా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకి పంపించి చనిపోయిన నక్సలైట్ల శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయం ఈ అర్బన్ నక్సలైట్లు చేయడం దౌర్భాగ్యమైనటువంటిదని ఎద్దేవా చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలు జరపాలనే డిమాండ్ కమిటీ తుపాకులు వదిలేసి ప్రభుత్వానికి తొంగిపోయి, ఒక పార్టీని ఏర్పాటు చేసుకొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తీసుకోవాల్సిందిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేలో భారత్ జిల్లా కన్వీనర్ రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రసాద్ కుమార్, కాలేజ్ ప్రెసిడెంట్ శివ, వెంకటేష్, మల్లేష్, శివ, ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



జూన్ 10. ( వుదయం ప్రతినిధి ) అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ మండలనికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పథక లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు తిమ్మాజీపేట మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఆవరణలో తిమ్మాజిపేట మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు ,మండల్ అధ్యక్షులు,నాయకులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మరికల్ జూన్ 10 (వుదయం విలేఖరి) మండల కేంద్రంలోని మంగళవారం సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాద్ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూర్ అయిన లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ సామాన్య న్యాయం చేస్తుందని పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందర్నీ గుర్తించి సహకారం అందిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్రంలో పార్టీలు మారిన అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదు

**బిజెపి నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



నాగర్ కర్నూల్ జూన్ 10 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్ 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ 18 నెలలు పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదని బిజెపి నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ కు అధికారం అప్పగించిన కుటుంబంలోని అల్లుడు కుమారుడు తాను ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గాలకు మాత్రమే నిధులను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని మిగిలిన నియోజకవర్గలను నిర్లక్ష్యం చేస్తే ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకునేందుకు వేల కోట్ల నిధులను మంజూరు చేసుకోవడం జరుగుతుందని ఆరోపించారు పాలకులు మారిన పార్టీలు మారిన సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితులు మాత్రం మారడం లేదని ఆరోపించారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 11 సంవత్సరాల లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పథకాలను తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని అందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో విస్తృతంగా సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి రావడం జరిగిందని రాబోయే ప్రభుత్వం బిజెపి అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని గతంలో ఒకరు దక్షిణ తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తే ప్రస్తుతం ఉత్తర తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడేందుకు ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని త్రిబుల్ తలాక్ బిల్లు ఆస్తుల నవరణ చట్టం లాంటి బిల్లులను పారదర్శకంగా పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ మహిళాభ్యుదయానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ రంగంలో కూడా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 119 నియోజకవర్గాలను సమాన దృష్టితో పరిగణలోకి తీసుకొని నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించి పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అంతం చేయడం జరిగిందని తెలిపారు మేకింగ్ ఇండియా పేరుతో స్వయంగా ఆయుధాలను తయారు చేసుకోవడం వల్ల ఉగ్రవాదాన్ని అంతం చేయడం జరిగిందని అన్నారు అంత్యోదయ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఈ సమావేశంలో మాజీ బీసీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు మాజీ ఎంపీ పోతుగంటి రాములు నాయకులు సుబ్బారెడ్డి భరత్ నాగరాజు, రాజవర్ధన్ రెడ్డి జాకీర్ హుస్సేన్ నారాయణ చారి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 13న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ

**-ఫెడరేషన్ ప్రతినిధి బృందం సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, జూన్ 10(వుదయం జిల్లా ప్రతినిధి) : ఈనెల 13న బాలసంద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) మహాసభను విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం సమక్షంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని తెలిపారు. మహాసభకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. మహాసభకు ఫెడరేషన్ సభ్యులు కదిలి రాండి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు పిలుపు ఈనెల 13న జరిగే ఫెడరేషన్ జిల్లా తృతీయ మహాసభకు ఫెడరేషన్ సభ్యులందరూ తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయనున్నామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగేలా ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ నాయకులు అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్, గిరెడ్డి అనిల్ రెడ్డి, దామెర వెంకటేష్, తోటకూర రామ్ దాస్, కొండ్రు దయాకర్, ఎం.శంకర్, ఎండీ భాష, ఈర్ల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య



చంద్రుగొండ,జూన్10: (వుదయం ప్రతినిధి) మద్యానికి బానిసై పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మంగళవారం మండలంలో వెలుగులోకి వచ్చింది. ఎస్సై శివరామక్రిష్ణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..... చంద్రుగొండ మండలం, వెంకటియాతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ మధుసూధన్రావు(28)కు వైవాహిక జీవితంలో ఏర్పడ్డ మనస్పర్ధల వల్ల భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మద్యానికి బానిసైనాడు. గత కొంతకాలంగా మద్యం మత్తులో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 9(సోమవారం) రాత్రి జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మధుసూధన్రావు మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇస్లావత్ రామచంద్రు పిర్యాదు మేరకు ఎస్సై శివరామక్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టాడు...

# కబడ్డీ పోటీలు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్ జూన్ 10 (వుదయం ప్రతినిధి)మంగళవారం నాడు జిల్లా కేంద్రం లో జడ్.పి.హెచ్.ఎస్ మైదానంలో ద్రోణ చార్య స్పోర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కి దాత ఆనంద్ రెడ్డి , మొదటి బహుమతి 20000/- దాత మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , రెండవ బహుమతి దాత 10000/- జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి వినోద్ , తృతీయ బహుమతి దాత తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ దాతలు ముందుకువచ్చారు%ఔ% ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు, అలాగే అతి త్వరలో నాగర్ కర్నూల్ లో స్టేడియం నిర్మాణం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొమ్మినేని అరెస్టు అప్రజాస్వామికం..

**ఏపీ ప్రభుత్వ తీరుపై నాగర్‌కర్నూల్‌లో జర్నలిస్టుల నిరసన**



నాగర్ కర్నూల్ జూన్ 10 (వుదయం ప్రతినిధి)సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసు పెట్టి జైలుకు తరలించడం అప్రజాస్వామికమైన చర్యగా సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, పాదం వెంకటేశ్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు, ఫ్లకార్డులతో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని చెప్పారు. జర్నలిజంలో 50 ఏళ్ల అపార అనుభవం ఉన్న కొమ్మినేనిని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలులో పెట్టారని మండిపడ్డారు. టీవీ డిబేట్‌లో మాట్లాడే విశ్లేషకుల వ్యాఖ్యలను జర్నలిస్టులకు, మీడియా సంస్థలకు ఆపాదించడం ఏంటని ప్రశ్నించారు. పాత్రికేసులపై ఏదైనా చర్యలు తీసుకునేందుకు చట్టబద్ధ సంస్థలు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉంటుందని, అక్రమ కేసులతో జైలులో పెట్టడం దుర్మార్గమని ఆక్షేపించారు. రాజకీయ కక్షలో భాగంగానే జర్నలిస్టులపై కేసులు, అరెస్ట్‌లకు పాల్పడుతూ పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బాదం పరమేశ్, కాణాపురం ప్రదీప్, శ్రీనుబాబు, మల్లేశ్, రామ్‌లక్ష్మన్, వినయ్, శ్రీశైలం, సాదిక్ పాషా, పిన్నంశెట్టి సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహుని ఆలయంలో... -మంత్రిగా మొదటిసారి ప్రత్యేక పూజలు

**-స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ**
**-నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్**





ధర్మపురి జూన్ 10(వుదయం విలేకరి):మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటిసారి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం సాయంత్రం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రాగా దేవస్థానం వక్షాన ఆలయ అర్చకులు, వేదపండితులు,ఈఓ సంకటాల.శ్రీనివాస్,ధర్మకర్తల మండలి సభ్యులు మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మీనరసిం హస్వామి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్ల తనకు మంత్రి పదవి లభించిందన్నారు. ఈ పదవి ద్వారా పేదల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి**
**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్**

హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, తెలంగాణ రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద,మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ లోని జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ

**డీఈఓ రోహిణి ఉత్తర్వులు జారీ**
**-కృతజ్ఞతలు తెలిపిన హెచ్ యూజే,- టీడబ్ల్యూజేఎఫ్**

హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) ఆర్.రోహిణి యాజమాన్యాలను కోరారు. దానికి సంబందించిన ఉత్తర్వులను మంగళవారం ఆమె విడుదల చేశారు. హైదరాబాద్ లో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే - టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ కోరిన విషయం తెలిసిందే. దీనికి డీఈవో రోహిణి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల మేనేజ్మెంట్లు జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజులో 50 శాతం వరకు రాయితీ కల్పించాలని కోరారు. డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐఓఎస్? (ఎంఈవో)లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో రోహిణి కి హెచ్ యూజే -టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు అరుణ్ కుమార్, కార్యదర్శి జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని హైదరాబాద్ లోని జర్నలిస్ట్ లు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ముడా కేసులో రూ.100కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ..!

బెంగులూర్ జూన్ 10 : మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మూడ స్థలాల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.100 కోట్ల మార్కెట్ విలువైన 92 ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ.400కోట్ల విలువైన ఆస్తులు ఈ కేసులో జప్తు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులు సహకార సంఘాల పేరుతో నమోదయ్యాయని.. ముడా అధికారులతో సహా పలువురు బడా వ్యక్తులకు బినామీలుగా ఉన్న వ్యక్తులపై ఈ ఆస్తులు ఉన్నాయని ఏజెన్సీ ఆరోపించింది. ఇప్పటివరకు తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ మార్కెట్ ప్రకారంగా రూ.400కోట్లుగా ఉంటుందని పేర్కొంది.ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సైతం కేంద్ర దర్యాప్తు సంస్థ సేకరించినట్లుగా సమాచారం.కేసు విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%వీఖణూ%)కి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది. ఆ భూమికి పరిహారం ఇవ్వాలని పార్వతి డిమాండ్ చేయడంతో ముడా ఆమెకు దక్షిణ మైసూర్‌లోని విజయానగర్‌లో 14 ప్లాట్లను కేటాయించింది. ఈ ప్లాట్ల ధర.. ఆమె ఇచ్చిన భూమి ధర కంటే ఎంతో విలువైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు కేటాయించారని మండిపడుతున్నాయి. ఈ భూ కుంభకోణం విలువ రూ.3వేలకోట్ల నుంచి రూ.4వేల కోట్ల వరకు ఉంటుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# తొలగించబడిన ఆంధ్రప్రదేశ్ బీసీ కులాలను తెలంగాణలో చేర్చవద్దు !

**తెలంగాణ బీసీ జాబితాలో చేర్చవదని బీసీ సంఘాలు అడ్డుకోలేదంటే బిసిలకు ద్రోహం చేయడమే !!**
**-కెఎన్‌వి అధ్యక్షులు పాపని నాగరాజు డిమాండ్**

హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ కులాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత తెలంగాణలో లేని బీసీ కులాలను గత తెరాస ప్రభుత్వం తొలగించింది. ఆ తొలగించిన బీసీ కులాలను తెలంగాణలో మళ్లీ ఏపి జాబితాలో నుంచి తొలగించారో అదే జాబితాలో చేర్చమని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అడగడం, ఆ వెంటనే బీసీ కమీషన్‌ను పురామాయించడం, ఆ వెంటనే పబ్లిక్‌హియరింగ్‌కు పిలవడం అంటేనే తెలంగాణ బీసీ సమాజానికి ద్రోహం తలపెట్టినట్లేనని కుల నిర్మూలన వేదిక, ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ ఐఎస్‌యు అభిప్రాయ పడుతుంది, వ్యతిరేకిస్తుంది. ఈ ఆంధ్ర బీసీ కులాలు తెలంగాణలోకి తీసుకురావడం కోసం ఆత్రుత పడుతున్న తెలంగాణ బీసీ ద్రోహులకు తగిన బుద్ధిచెప్పక తప్పదని హెచ్చరిస్తున్నాం. పీడిత తెలంగాణ బీసీ ప్రజలు స్వాగతించబద్దని కోరుతున్నాం. ఇప్పటికైన బీసీ తెలంగాణ సంఘాలు, మేదావులు, రాజకీయ పార్టీలు, ప్రతిపక్షాలు వాళ్లు స్పష్టత చేయాలి. అంతే కాదు, ఎందుకోసం తెలంగాణ రాష్ట్రన్నీ తెచ్చుకున్నామో కూడా స్పష్టం కూడా చేయాలి? ఇప్పటికే తెలంగాణలో, ఆంధ్ర వలస పెత్తందారీ కులాల దోపిడీ ఎక్కువైంది. అదే క్రమంలో అభివృద్ధి అయినా ఆంధ్ర అణగారిన కులాలు వలన తెలంగాణ పీడిత కులాల వారు అన్యాయంకు గురవుతారు.
బీసీ జాబితాలో తూర్పు కాపుల్ని చేర్చవద్దని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆందోళన చేసిన చరిత్ర ఉంది. ఆనాడు బీసీలకు చేయాల్సిన ద్రోహాన్ని ఆనాటి బీసీ సంఘాలన్నీ చేశాయి. అదే వరుస క్రమాన్ని అనుసరిస్తే నేటి బీసీ కుల సంఘాలుగా ఇంకా ఉండటం అంటే బీసీలకు ద్రోహాన్ని తలపెట్టడమే అవుతుంది. తూర్పు కాపులు పాలక, భూస్వామ్య, పెత్తందారి ఆధిపత్య కులాలు. మిగితా కులాలు పాలక, పెత్తందారుకులాలు కాకపోయినా తెలంగాణ బీసీ కులాల కన్నా అభివృద్ధి కులాలే. కావున తెలంగాణలో ఉన్నటువంటి బీసీ కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికంగా వెనుకబాటు తనానికి గురైన పరిస్థితి ఉంది. ఒకవేళ ఆ కులాల్ని ఇక్కడ చేర్చడం వలన ఇక్కడి బిసి కులాల అభివృద్ధికీ విఘాతం కలిగించే వాళ్లే అవుతారు. తెలంగాణలో నీళ్లు, నియమకాలు, నిధులు కోస్తాంధ్ర వలసవాద పాలకులు కొల్లగొట్టారు. ఆ కొల్లగొట్టిన దాంట్లో పీడిత కులాల్లో ఉన్న పాలకవర్గాల వారు లేరు అని అనటం అవివేకం అవుతుంది. ఒక్క మాటలో తెలంగాణ పీడిత ప్రజలపై ఆంధ్ర వలసవాద పెత్తందారి పాలక దోపిడిదారులే ఆధిపత్యం, వివక్షత, దోపిడీ కొనసాగించారు. అందుకోసమే తెలంగాణ పీడిత వర్గాలు మూకుమ్మడిగా పాల్గొని ఈ తెలంగాణను సాధించుకున్నారు.

# ఫాస్ట్ ఫుడ్ తో రోగాల బారిన పడుతున్న వినియోగదారులు

**చోద్యం చూస్తున్న అధికారులు**
**జాతీయ వినియోదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు**



హైదరాబాద్ జూన్ 10 :ఫాస్ట్ ఫుడ్ తో రోగాల బారిన పడుతున్న వినియోగదారులు చోద్యం అధికారులు చూస్తున్నారని జాతీయ వినియోదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు అన్నారు.మంగళవారం మాసబ్ ట్యాంక్ లో సీసీఐ అధ్యక్షులు ఆఫీసులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశమునకు సిసిఐ జాతి ఉపాధ్యక్షులు హరిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రంగులు కలిసిన పదార్థాలు తిని రోగాలు బారిన పడుతున్నారన్నారు నిల్వ ఉంచిన చికెను మిగిలిపోయిన కోడిగుడ్లు వంటివి తినడం వలన గ్యాస్ సమస్యలు అల్సర్ వంటి సమస్యలు అధికంగా వస్తున్నాయని ప్రధానంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో తిన్నవారిలో నోటికి 80 శాతం మంది గ్యాస్ ట్రిక్ అల్సర్ క్యాన్సర్లతోటి బాధపడుతున్నారని అన్నారు సి సి ఏ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ భీమిరెడ్డి అధ్యక్షత వహించారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేవు వంటలకు పామాయిల్ ను వినియోగిస్తున్నారు కళాయిలో అడుగున అన్నం అంటుకుపోకుండా ఉండేందుకు ఎక్కువగా పామ్ ఆయిల్ వాడి తొందరగా పదార్థాన్ని తీసి కస్టమర్లకు అందిస్తున్నారు ఫుడ్ కార్పొరేషన్ నగరపాలక సంస్థ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ప్రధానంగా ఫ్రైడ్ రైస్ మంచూరియా నూడిల్స్ వంటి పదార్థాల్లో క్యాబేజీ టమోటా ఉల్లిపాయలు కొత్తిమీర వంటి ఆకు కూరగాయలు వినియోగిస్తారు అయితే మార్కెట్లో నాసిరకంగా పక్కన పెట్టిన టమోటాలు ఆకుకూరలు కొత్తిమీర పుదీనా క్యాబేజీ వంటి వాటిని తక్కువ ధర కొనుగోలు చేసి వాటిని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వంటల్లో వాడి వినియోగదారులకు అందిస్తున్నారు కోడిగుడ్లు కూడా చికెన్ స్టాల్స్ కోడిగుడ్లు విక్రయించే దుకాణాల్లో పగిలిపోయి ఉన్న వాటిని కొనుగోలు చేసిన వాటిని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వాడుతున్నారు అధ్యక్షత వహించిన ప్రసంగిస్తూ రోజులు మారాయి ఉరుకులు పరుగులు జీవనం ఆహార పదార్థాలు ఆకర్షిస్తున్నాయి ప్రస్తుతం సంప్రదాయం వంటకాలు తినేందుకు ఇష్టపడటం లేదు ముఖ్యంగా యువత ఫ్యాషన్ తిండి అలవాటు పడి రోగాలు బారిన పడుతూ వైద్యులను ఆశ్రయిస్తున్నారు గుమగుమలాడే పదార్థాలలో రంగులు నెరవేస్తున్నారు దీంతో ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుంది ఎక్కడపడితే అక్కడ కుక్క గొడుగుల్లా వెలుస్తున్న లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తున్న అధికారులు మీనమేషాలు ఎక్కడ పెడుతున్నారు వెంటనే సంచార ఆహార ప్రయోగశాలలో ఉన్న వాటి మీద టోల్ ఫ్రీ నెంబర్లు వేయకపోవడం అధికారుల అసమర్థతకు అలసత్వకు నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో సీసీఐ కార్యవర్గ సభ్యులు, సిసిఎస్ సెక్రెటరీ సూపర్ బా నారాయణరెడ్డి ప్రసంగించారు

# కవులు,కళాకారులు, కార్మికులకు కర్షకులకు వల్లూరి ఫౌండేషన్ ఘన సన్మానం

**పలువురికి డాక్టరేట్ ప్రదానం**



హైదరాబాద్ జూన్ 10 ( )బీతెలంగాణ ఫార్మేషన్ డే ఆన్యువల్ అవార్డు ఫంక్షన్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో జి జి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీనివాస్ రాజు అధ్యక్షత జరిగిన ఈఅవార్డు ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి అడిషనల్ డిసిపి వెంకటరమణ మరియు సినీ రంగ ఆర్టిస్టులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ సామాజిక చేసే కవులు కళాకారులకు వివిధ రంగాల కార్మికులకు కర్షకులకు సోషల్ వర్క్ యాక్టివేట్ నిర్వహిస్తున్నటువంటి వారిని గుర్తించి మీ వల్లూరి ఫౌండేషన్ ద్వారా అవార్డు ఇస్తున్నారంటే మంచి శుభ పరిణామమన్నారు. ఇలాంటి ఇంకెన్నో కార్యక్రమాలు చేయాలని అదేవిధంగా ఈ సమాజంలో ఉన్న పేదవారిని కూడా గుర్తించి మీ ఫౌండేషన్ ద్వారా ముందుకు తీసుకువెళ్లాలని తాను భావిస్తున్నానన్నారు. అదేవిధంగా వల్లూరి ఫౌండేషన్ ద్వారా అక్కనపల్లి శ్రీనివాస్ చారి ఈసీఐఎల్ కి చెందిన వ్యక్తి లెజెండ్స్ సోషల్ సర్వీస్ అండ్ క కల్చలేర్ ఆర్గనైజేషన్ పౌండర్ చైర్మన్ని పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారిని గుర్తించి డాక్టరేట్ పట్టా సర్టిఫికెట్ మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ గారు మరియు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా వారికి డాక్టరేట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. వారితోపాటు 25 నుంచి 30 మంది వరకు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు దైవాజ్ఞ శర్మ వల్లూరి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లింగం ,రాంపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ , జై భీమ్ ఫౌండేషన్ చైర్మన్ బందెల యాదగిరి, సింగర్ కృష్ణవేణి, భాష్పాక యాదగిరి , బండపల్లి మల్లేష్ , మచ్చ చంద్రయ్య, వల్లూరి ఫౌండేషన్ కార్యవర్గ సభ్యురాలు కుంకుమ భారతి తదితరితులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి అడ్లూరికి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం

**రాయపట్నం నుండి ధర్మపురి వరకు భారీ బైక్ ర్యాలీ**







ధర్మపురి జూన్ 10(వు దయం విలేకరి): రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మంగళ వారం నియోజక వర్గ కేంద్రానికి తిరిగి వస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ధర్మారం మండలం పత్తిపాక ఎక్స్ రోడ్డు, ధర్మారం,పెగడపెల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నంది చౌక్ మీదుగా శ్రీలక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం వరకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని,శ్రీలక్ష్మి నరసింహా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిం దని,కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేక పోయిందని, తెలంగాణలో సుప్రీం కోర్టు జడ్జీ మెంట్ ప్రకారం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నని, ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.వీరి వెంట నియోజక వర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేరళ తీరానికి అతి పెద్ద నౌక

ప్రపంచంలోనే అతి పెద్ద సరుకు రవాణా నౌక, భారతదేశ ప్రతిష్టాత్మక ఎంఎస్‌సి ఇరినా సోమవారం కేరళ తీరంలోని విజింజం అంతర్జాతీయ రేవుకు చేరుకుంది. సరకుల రవాణా సమర్థతలో ఇది ఇతర నౌకల కన్నా చాలా ముందుంది. తెల్లవారుజామున ఈ కంటైనర్ షిప్ ఇక్కడికి చేరిన విషయాన్ని రేవు అధికారులు మీడియాకు తెలిపారు. ఈ కంటైనర్ షిప్ వెడల్పు 399. 9 మీటర్లు. కాగా వెడల్పు 61.3 మీటర్లు. ఈ విధంగా ఇది అంతర్జాతీయ ప్రామాణిక స్థాయి ఫుట్‌బాల్ మైదానం కంటే మించి ఉంటుంది. ఒక్కరోజు ఈ షిప్ ఇక్కడి రేవులో ఉంటుంది. ఇది ఇక్కడికి చేరుకోగానే పోర్టు అధికారులు, సిబ్బంది సాంప్రదాయక జల అభివాదాల ఘట్టం చేపట్టారు. ఎంఎస్‌సి ఇర్నాను ప్రధాని మోడీ మే 2వ తేదీన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ భారీ స్థాయి నౌక వాహక సామర్థం 24, 346 టిఇయూలు ఉంటుంది. సముద్ర జలాల ద్వారా సాగే అంతర్జాతీయ వ్యాపారంలో భారతదేశ కీలక పాత్రకు ఈ భారీ నౌక ప్రతీకగా నిలిచింది. కేరళ తీరానికి ఈ భారీ నౌక రావడం రాష్ట్రానికి చారిత్రక క్షణం అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. ఈ నౌకకు కేరళ సాదర స్వాగతం పలుకుతోందన్నారు.